క్లుప్తంగా

ప్రారంభమైన ఓటర్ల సర్వే

వేంపల్లె : వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణకు రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఓటర్ల సర్వేను ప్రారంభించిందని వేంపల్లె మండల తహసీల్దార్ ఎస్.చంద్రశేఖరరెడ్డి తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుంచి వచ్చేనెల ఆగస్ట్ 21వ తేదీవరకు ఇంటింటికి బీఎల్ఓల సర్వే ఉంటుందని.. బోగస్ ఓట్ల ఏరివేతపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించిందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగేలా చూడటం, జనవరి 2024 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు.

ఆర్టీపీపీలో పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

ఎర్రగుంట్ల : ఈనెల 26వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీపీపీలోని పవర్ హౌస్ గేటు వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ పొన్నా శివయ్య, సెక్రటరీ జనరల్ వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు యాజమాన్యం పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. కార్యక్రమంలో పి. వెంకటస్వామి, హరిఓబుళరెడ్డి, అమిద్, రమేష్, బాలసుబ్బన్న చంద్రశేఖర్, ఏఏఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, ఎంఈఓ గంగిరెడ్డి

చెన్నూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మెనూ ప్రకారం అందిస్తున్న భోజనాన్ని ఎంఈఓ గంగిరెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్‌లు పరిశీలించి మాట్లాడారు. నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను, వసతులను పరిశీలించారు. త్వరలోనే నాబార్డ్ నిధులతో పాఠశాలను మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.

ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకటేశులు

సింహాద్రిపురం : మండలంలోని బలపనూరు, అంకాలమ్మగూడూరు, అగ్రహారం, సింహాద్రిపురం, కసనూరు, ముసల్‌రెడ్డిపల్లె, నంద్యాలంపల్లె గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం పులివెందుల ఆర్డీఓ వెంకటేశులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ జగదీష్, ఎన్నికల ఆపరేటర్ గంగరాజు, సీనియర్ అసిస్టెంట్ మహేశ్వరరెడ్డి, ఆయా గ్రామాల వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా వైద్య శిబిరం

చింతకొమ్మదిన్నె : మండలంలోని లక్కిరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాల వద్ద ఆదివారం ఉచిత వైద్య మెగా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సహస్ర ఫౌండేషన్ అధ్యక్షుడు నాగమల్లారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్యా శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, విష జ్వరాలపై శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్ టెస్టులు ఉచితంగా నిర్వహిస్తామన్నారు.

పందులను గ్రామాలకు దూరంగా వదలాలి

చెన్నూరు : గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పందులను గ్రామాలకు దూరంగా పందుల యజమానులు వదలాలపి లేకుంటే కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ సిద్ధిగారి వెంకటసుబ్బయ్య, కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఎంపీటీసీ ముదిరెడ్డి సుబ్బారెడ్డిలు వారిని హెచ్చరించారు. పందుల యజమానులకు ఎన్నిసార్లు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ వారి పద్ధతులు మార్చుకోలేదన్నారు. రెండు, మూడు రోజులలో పందులను ఊరికి దూరంగా తరలించకపోతే పందుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విత్తన శుద్ధి చేసుకోవాలి

కొండాపురం : మండలంలోని మురగంపల్లెలో శనివారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్‌లోసాగు చేసే వేరుశనగ విత్తేటప్పుడు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏవీ రామంజులరెడ్డి తెలిపారు. పంట సాగుచేసే ప్రతి రైతు ఒక కేజీ విత్తనాలకు 5 గ్రాముల ట్రైకో డర్మావిరిడితో విత్తనశుద్ధి చేయాలన్నారు. పంట చుట్టు కంచెగా జొన్న నాలుగుసాళ్లు వేసుకోవాలన్నారు. ప్రతి పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో పీఎం కిసాన్‌కు సంబంధించి 211 మంది ఈకే వైసీ చేసుకోని వారున్నారన్నారు. వారికి ఈనెల 27వ తేదీ వరకు గడువు ఉందన్నారు. వ్యవసాయ సహాకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



వల్లూరులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



వేములలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ

వల్లూరు : కుల మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. వల్లూరులోని గ్రామ సచివాలయ ఆవరణలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నవరత్నాలు పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే కాక చెప్పని పథకాలను కూడా అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో వేలాది హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కే తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు ఒక వైపు, సంక్షేమ పథకాల అమలులో రికార్డు సృష్టించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక వైపు వచ్చే ఎన్నికల్లో తలపడనున్నారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ వెన్నంటి వుండాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలకు ఉచితంగా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీలు గంగయ్య, సుబ్బరాయుడు, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, కిషోర్‌కుమార్, నారాయణరెడ్డి, పిచ్చిరెడ్డి, సుబ్బారెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, బాలిరెడ్డి, గోము సుబ్బారెడ్డి, శశికుమార్‌రెడ్డి, కరుణాకర్, ఎంపీడీవో జుబేద, తహసీల్దార్ శంకర్‌రావు, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, ఏవో సాయిజ్యోతి, ఎంఈవో లిల్లెమ్మ, ఏపీ వో పార్థసారధి, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : మండలంలోని ఉప్పరపల్లె గ్రామ సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పేద ప్రజలకు మరింత సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అనంతరం ఆయన ఉప్పరపల్లె గ్రామపంచాయతీలో 108 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. వలంటీర్లకు ఆయన ప్రోత్సాహం కింద నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర హార్టికల్చర్ సలహాదారులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ వెంకటసుబ్బయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్‌ఆర్, మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఎంపీటీసీలు, తహసీల్దార్ పఠాన్ అలీఖాన్, ఎంపీడీవో సురేష్‌బాబు, నాయకులు, కార్యకర్తలు వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం వార్డు సచివాలయంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం 1128 తదితర పత్రాలను లబ్ధిదారులకు ఆయన అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేశ్వరరెడ్డి, శివలక్ష్మి, మున్సిపల్ ఇంజనీర్ సురేంద్రబాబు, జగనన్న కన్వీనర్లు, గృహ సారథుల ఇన్‌చార్జి చంద్రమౌళి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

వేములలో..

వేముల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇనచార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కోగటం వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి, పీసీబీ రాష్ట్ర డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, సర్పంచ్ సాకే రామాంజనమ్మ, సచివాలయ కన్వీనర్ రవీంద్రారెడ్డి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా సాగిందని ఎంపీపీ ఎం.అమృత తెలిపారు. శనివారం ఇప్పట్ల గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సచివాలయ సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇప్పట్ల, అంబకపల్లె, హిరోజీపురం గ్రామాల్లోని అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఇప్పట్ల, అంబకపల్లె సర్పంచ్‌లు అంకాలమ్మ, రాధాదేవి, ఇప్పట్ల ఉప సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగభూషణ్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఏఓ రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మైలవరంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మండలంలోని తొర్రివేముల గ్రామ సచివాలయంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు తదితర ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహాలక్ష్మీ, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు ఎంపీడీఓ రామ చంద్రారెడ్డి, తహసీల్దారు తిరుపతయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు ధన్నవాడ మహేశ్వరరెడ్డి, రామాంజనేయ యాదవ్, విష్ణు, రంగప్ప, గుర్విరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని గంగిరెడ్డిపల్లె సచివాలయంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గంగిరెడ్డిపల్లె, మిట్టపల్లె గ్రామాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ.9 కోట్లు మంజూరు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అనంతరం 435 మంది లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాను అందజేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, ఉప సర్పంచు కిషోర్‌కుమార్‌రెడ్డి, వీరపునాయునిపల్లె ఎంపీటీసీ రాఘవయాదవ్, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు ప్రతాప్‌యాదవ్, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తులసిరెడ్డి, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక 8వ సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ గాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు పల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ సోమశేఖరరెడ్డి, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రముఖ వైద్య నిపుణుల రాక

ఉచిత షుగర్ పరీక్షలు

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బొదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ దినేష్ కుమార్‌రెడ్డి కిడ్నీలో రాళ్లు, కిడ్నీ వాపు, కిడ్నీ గడ్డలు, కిడ్నీ అండ్ యూరిన్ ఇన్ఫెక్షన్, మూత్ర సమస్యలు తదితర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బులు వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ప్యాంక్రియాస్ క్యాన్సర్‌లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. అలాగే ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. షుగర్ పరీక్షలు చేయించాలనుకునేవారు పరగడపున ఏమి తినకుండా రావాలన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

నూతన గ్రంథాలయం ప్రారంభం



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న వైఎస్ మధురెడ్డి, గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ లింగా ఉషారాణి

తొండూరు : స్థానిక నూతన గ్రంథాలయాన్ని శనివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రూ.40లక్షల పాడా నిధులతో ఈ గ్రంథాలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో శాప్ రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు రామమునిరెడ్డి, జిల్లా కార్యదర్శులు రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆమీరుద్దీన్, పులివెందుల మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రంథాలయాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు



పీహెచ్‌సీలో మందులను పరిశీలిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు

చెన్నూరు : మండలంలోని రామనపల్లి ఆరోగ్య ఉపకేంద్రంలో శనివారం అర్హులైన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు తనిఖీ చేసి పీహెచ్‌సీలోని రికార్డులను పరిశీలించారు. అర్హులైన వారికి అందరికీ కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందిస్తారని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే రాచిన్నాయపల్లెలో పిల్లలకు టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అలాగే చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ఓపీ, ఐపీ సేవలు సక్రమంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'మిషన్ ఇంద్ర ధనుస్సు'ను విజయవంతం చేయండి

లింగాల : ఆగస్టులో ప్రారంభం కానున్న మిషన్ ఇంద్ర ధనుస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన లింగాల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వచ్చేనెలలో మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంపై సిబ్బంది సమావేశం నిర్వహించి తగిన సూచనలు, సలహాలను ఇచ్చారు. పీహెచ్‌సీ డాక్టర్ సుభాషిణి, సీహెచ్‌ఓలు మునిరెడ్డి, శివరాం, సీనియర్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్‌ను తప్పనిసరిగా చేసుకోవాలి



కమలాపురంలో ఈ-క్రాప్ బుకింగ్ చేసే విధానాన్ని వివరిస్తున్న ఏడీ సరస్వతి

కమలాపురం : ఖరీఫ్ 2023లో పంటలు సాగు చేసిన రైతుల పంట పొలాలను సందర్శించి ఈ-క్రాప్ బుకింగ్‌ను జియో కోఆర్డినేట్స్ సమన్వయంతో పక్కాగా చేయాలని ఏడీ సరస్వతి తెలిపారు. శనివారం కమలాపురం 4వ ఆర్‌బీకేలో మండలంలోని వీఏఏ, వీఆర్ఓ, సర్వేయర్లకు ఈ-క్రాప్ బుకింగ్ యాప్‌పై టెక్నికల్ పర్సన్ మహేశ్వర్‌రెడ్డి శిక్షణనిచ్చారు. ఈ-క్రాప్ బుకింగ్ యాప్ గురించి వీడియో ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తూ అవగాహన కల్పించారు. సర్వే నెంబర్ వద్దకు వెళితేనే యాప్‌లో మైబైల్ కెమెరా ఆన్ అవుతుందని, అప్పుడు మాత్రమే ఈ-క్రాప్ బుకింగ్ చేయాల్సి ఉంటుందని ఆమె వివరించారు. ఏ మాత్రం అవినీతికి ఆస్కారం లేకుండా ఈ యాప్ రూపొందించారన్నారు. సర్వే నెంబర్‌కు కొంత దూరంలో ఉన్నా కెమెరా ఆన్ కాదన్నారు. రైతు ఒక చోట ఉండి మరో చోట ఈ-క్రాప్ బుకింగ్ చేయాలంటే కుదరదన్నారు. ఇన్సూరెన్స్, క్రాప్ బుకింగ్, సున్నా వడ్డీ పంట రుణాలు, కనీస మద్దతు ధర ఇలా అన్ని రకాల పథకాలకు ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి అన్నారు. పీఎం కిసాన్ 14వ విడత డబ్బులు పడాలంటే ఈకేవైసీ తప్పని సరిగా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఏఈఓ దస్తగిరి, వీఏఏలు, వీఆర్ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు జియో కోఆర్డినేటర్స్ ఆధారంగా పంట నమోదు చేయాలని ఏఓ చెన్నారెడ్డి సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో పంట నమోదుపై వీఏఏ, వీహెచ్‌ఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది జాయింట్ అజమాయిషీ ద్వారా ఈ-క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. సర్వే నెంబర్‌కు కొంత దూరంలో ఉన్నా కెమెరా ఆన్ కాదన్నారు. అనంతరం ఈ-క్రాప్ టెక్నికల్ పర్సన్ నాగ సుదర్శన్, ఈ-క్రాప్ బుకింగ్ యాప్ గురించి వీడియో ద్వారా ప్రత్యక్ష ప్రసాం చేస్తూ అవగాహన కల్పించారు.

వేంపల్లెలో..

వేంపల్లె : ఖరీఫ్ 2023కు సంబంధించి ఈ-క్రాప్ నమోదుపై శనివారం మండలంలోని రైతు భరోసా కేంద్ర ఇన్‌చార్జిలకు, వీఆర్ఓలకు, ఎంఏఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఈ-క్రాప్ యాప్‌ను రూపొందించారని, అలాగే పంట కాలం పూర్తైన తర్వాత ఆయా ఆర్థిక పరిధిలోని రైతులు ఈ-క్రాప్ నమోదు జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఓ రాజేంద్ర ప్రసాద్, ఆర్‌బీకే ఇన్‌చార్జిలు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం పంట నమోదుపై వ్యవసాయ సహాయకులు, రెవెన్యూ అధికారులకు మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంట నమోదు చేయు సమయంలో వ్యవసాయ సహాకులతో పాటు వీఆర్ఓలు, సర్వేయర్ ముగ్గురు కలిసి నమోదు చేయాలని చూసించారు. నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా చేపట్టాలన్నారు. నమోదు వివరాలను గ్రామ సభలు నిర్వహించి రైతులకు తెలపాలన్నారు. టెక్నికల్ ఆపరేటర్ గురునాయక్ మాట్లాడుతూ పంట నమోదు యాప్ పనితీరు గురించి తెలియజేశారు. వ్యవసాయ సహాయకులు, రెవెన్యూ అధికారులు, సర్వేయర్‌లు పాల్గొన్నారు.



కరోనాలోనూ సేవలు



వల్లూరు మండలంలోని పెద్దలేబాక ఎస్సీ కాలనీలో గ్రామ వలంటీర్‌గా పనిచేస్తున్న బోడెల్లగాల్ల వెంకట రమణ కరోనా సమయంలో కూడా పీపీ కిట్ ధరించి మరీ సేవలను అందించాడు. నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ మన్ననలు పొందుతున్నాడు. కరోనా సమయంలో పెన్షన్ దారుడైన చిన్న గురివిగాల్ల యల్లయ్య అనారోగ్యంతో కడపలోని ఆసుపత్రిలో చేరాడు. వలంటీర్ వెంకటరమణ ఆసుపత్రికి వెళ్లి పీపీ కిట్ ధరించి పెన్షన్ అందజేశాడు. వైద్యులు మొదట నిరాకరించినా తరువాత పీపీ కిట్ ధరించి పెన్షన్ డబ్బులు అందించడానికి అనుమతించారు. – వల్లూరు

ఆస్పత్రికి వచ్చి పెన్షన్ అందించాడు



నాపేరు నాగసుబ్బమ్మ. నేను పెద్దలేబాక ఎస్సీకాలనీలో నివసిస్తున్నాను. నాభర్త యల్లయ్య కరోనా సమయంలో కడప ఆస్పత్రిలో ఉంటే మా వలంటీర్ వెంకటరమణ ఆ సమయంలో కూడా వచ్చి పెన్షన్ అందజేశాడు. మా ఇబ్బందులను చూసి ఆసుపత్రికి వచ్చి పెన్షన్ డబ్బు ఇచ్చాడు.

–నాగ సుబ్బమ్మ, పెద్ద లేబాక ఎస్సీ కాలనీ

అర్హులను వదలకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ



చక్రాయపేట మండలం అద్దాలమర్రిలో వలంటీరుగా స్వర్ణకుమారి పనిచేస్తోంది. పరిధిలో 70 కుటుంబాలు ఉన్నాయి. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించడమే కాకుండా అర్హులైన వారికి దరఖాస్తు చేయించి పథకం అందేవిధంగా చేస్తుంది. లబ్ధిదారుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సమాచారాన్ని అందించి వారి సమస్యకు పరిష్కారం చూపేది. – చక్రాయపేట

వలంటీర్లు వచ్చాక ఎంతో మేలుగా ఉంది



నాపేరు బత్తిన మల్లారెడ్డి. మాది అద్దాలమర్రి గ్రామం. మా వలంటీరు స్వర్ణమ్మ మాకు మంచిగా సేవలు అందిస్తోంది. ప్రభుత్వ సమాచారం ఏదైనా ఉంటే వెంటనే మాకు చెబుతుంది. పింఛన్ టైమ్ వస్తే నిద్రలేపి చేతికి ఇచ్చి వెళుతుంది. గత ప్రభుత్వంలో పథకాలకు సంబంధించి ఏ సమాచారం తెలిసేది కాదు. ఇప్పుడు అన్ని సమాచారాలు తెలుస్తున్నాయి.

బంధువుల కంటే ఎక్కువగా ...



జమ్మలమడుగు పట్టణంలోని నెహ్రూనగర్‌లో వలంటీర్‌గా పనిచేస్తున్న నాగార్జున నాలుగ సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తున్నాడు. ఒకటో తేదీ వచ్చిందంటే తెల్లవారకముందే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ అందిస్తాడు. కరోనా కాలంలో సైతం పింఛన్‌ను అందించాడు. ఇంట్లో లేకపోతే వారు ఎక్కడున్నారో తెలుసుకుని వారి పరిస్థితినిబట్టి దూర ప్రాంతమైనా వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్నాడు.

– జమ్మలమడుగు

ఎక్కడున్నా వచ్చి పింఛన్ ఇస్తున్నాడు..



నాపేరు సుబ్బమ్మ జమ్మలమడుగులోని నెహ్రూనగర్‌లో నివసిస్తున్నాను. నాకు ప్రమాదంలో కాలువిరిగి వేంపల్లెలోని తన కూతురు దగ్గర ఉంటున్నాను. మా వలంటీర్ నాగార్జున నా పరిస్థితిని అర్థంచేసుకుని వేంపల్లెకు వచ్చి రెండు నెలల పింఛన్ అందజేశాడు. తన బంధువులకంటే ఎక్కువగా నాకు సేవలను అందించాడు.

మణిపూర్‌లో హింసను ఆపాలి

కమలాపురం : మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న హింసలను తక్షణం ఆపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్ లక్ష్మీదేవి డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మణిపూర్‌లో మూడు నెలల నుంచి మణిపూర్‌లో మైతే, కుకి తెగల మధ్య మొదలైన హింసాకాండ వల్ల 150 మంది హత్య చేయబడ్డారన్నారు. అనేక మంది కుకి తెగకు చెందిన వారి గృహాలను తగలబెట్టారన్నారు.

జమ్మలమడుగు : మణిపూర్‌లో జరుగుతున్న ఆఘాయిత్యాలను ఆపాలని సీపీఎం నాయకుడు శివనారాయణ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పాత బస్టాండ్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే సీఎం లక్ష్యం



సీఎం వైఎస్ జగన్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

సింహాద్రిపురం : రైతులను రారాజులను చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌పార్టీ రాష్ట్ర డాక్టర్స్ విభాగపు కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉద్యానశాఖ రాష్ట్ర మెంబర్ శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుల ఆనందోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం ఏ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా పథకాలు చేపట్టి ప్రజల ముంగింటకే చేర్చడంతోపాటు రైతును రారాజు చేయాలని సీఎం లక్ష్యంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏడాదికి ఆ ఏడాది బీమా చెల్లిస్తూ ఈ ఏడాదిలో పత్తి, వేరుశనగ, ఉల్లి, కంది తదితర పంటలకుగానూ 4965 మంది రైతులకు 19089 ఎకరాలలో రూ.17.56 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంత భారీగా నిధులు మంజూరు చేయలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహాదారుడు అరవిందనాథరెడ్డి, ఎంపీటీసీ జాఫర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, మహేశ్వరరెడ్డి, ముక్కంటి శివశంకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, హైటెక్ రవీంద్రనాథరెడ్డి, రాజాబాబు, కరుణాకర్‌రెడ్డి, బాబురెడ్డి, సుబ్బారెడ్డి, కేశవరెడ్డి, కృపాకర్‌రెడ్డి, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి

మండల సమావేశంలో జెడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య

ఎర్రగుంట్ల : మండలస్థాయి అధికారులు ప్రజా సమస్యలపై స్పందించాలని జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య కోరారు. శనివారం ఎంపీడీఓ సభాభవనంలో ఉప మండలాధ్యక్షుడు మల్లు మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో విద్యుత్‌శాఖకు సంబంధించి సమస్యలు చాలా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు స్పందిచడంలేదన్నారు. ఉప మండలాధ్యక్షుడు మాట్లాడుతూ వై.కోడూరు గ్రామంలో విద్యుత్ స్తంభాలు కూలిపోయే దశలో ఉన్నాయని వాటిని సరి చేయాలన్నారు. మండలస్థాయి వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. చిలంకూరు ఎంపీటీసీ కొండయ్య మాట్లాడుతూ చిలంకూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ లేదని , మత్తు పానీయాలకు అలవాటు పడుతున్నారని దీనిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వై.కోడూరు సర్పంచ్ వాసుదేవరెడ్డి రెవెన్యూ సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. ఉపాధి హామీ పనులలో గ్రామంలో పాగేరు నదిలో పూడికతీత పనులు చేపట్టాలన్నారు.. ఎంపిటీసీ రమణారెడ్డి మాట్లాడుతూ పొట్లదుర్తిలో డ్రైనేజీ పూడికలు తీయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాగ్యలక్ష్మీలు వివిధ శాఖ అధికారులు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కార్యదర్శులు పాల్గొన్నారు.